471) బౌళి

ప॥ ఈతనిమూలమేదో యిలగలధనములు। యీతడు మాకు గలడు యెంత లేదు ధనము॥

చ॥ విరతి మాధనము విజ్ఞానమే ధనము। మరిగినతత్త్వమే మాధనము।
పరము మాధనము, భక్తే మాధనము మా-। కరిరాజవరదుడే కైవల్యధనము॥

చ॥ శాంతమే మాధనము సంకీర్తనే ధనము। యెంతైనా నిశ్చింతయే ఇహధనము।
అంతరాత్మే మాధనము హరిధ్యానమే ధనము। ఇంతట లక్ష్మీకాంతు డింటిమూలధనము॥

చ॥ ఆనందమే ధనము ఆచార్యుడే ధనము। నానాట బరిపూర్ణమే ధనము।
ధ్యానమే మాధనము దయే మాధనము। పావన శ్రీవేంకటాద్రిపతియే మాధనము॥